నమస్తే తెలంగాణ

నాగర్‌కర్నూల్

5 | మహబూబ్‌నగర్, ఆదివారం 2 మార్చి 2025 | NAGARKURNOOL

తాగునీటికి తండ్లాట

- రుక్కంపల్లిలో తీవ్ర ఎద్దడి.. పంట బోర్ల నీరే దిక్కు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నవాబ్‌పేట, మార్చి 1: మండలంలోని రుక్కంపల్లిలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్నది. కాకర్లపహాడ్ శివారులోని ప్రధాన ట్యాం కు నుంచి మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడం లేదు. విద్యుత్, టెక్నికల్ సమస్యల పేరుతో సరఫరాను కొనసాగించ డం లేదు. దీంతో గ్రామస్తులు దాహార్తితో అలమటిస్తున్నారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీలో సమస్య జఠిలంగా ఉన్నది. నీటి కోసం బిందెలు పట్టుకొని మహిళలు గ్రామ శివారులోని బోర్ల వద్దకు పరుగులు పెడుతున్నారు. ప్రతిరోజూ వదలాలంటే ఎవ రూ ఒప్పుకోవడం లేదని వాపోతున్నారు. అధికారుల దృష్టికి సుకెళ్లినా పట్టించుకో వడం లేదని ఆరోపించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ షమీయుల్లా

వ్యవసాయ బోరు నీటిని పట్టుకుంటున్న మహిళలు

ఖాన్‌ను వివరణ కోరేందుకు యత్నించగా.. అందుబాటులోకి రాలేదు. పంచాయతీ కార్యదర్శి సుష్మాభారతిని సంప్రదించగా.. ప్రధాన ట్యాంక్ నుంచే నీరు రావడం లేదు, మా పొరపాటు లేదని చెప్పుకొచ్చారు.

నెలవంక తొంగి చూసింది..

- నేటి నుంచి రంజాన్ మాసం షురూ
- ఉపవాస దీక్షలు చేపట్టనున్న ముస్లింలు

జడ్చర్లటౌన్, మార్చి 1 : ముస్లింలు అత్యంత నిష్టగా ఉపవాస దీక్షలు చేపట్టే పవి త్ర రంజాన్‌మాసం ప్రారం భమైంది. రంజాన్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మసీదుల్లో విద్యుద్దీ పాలతో ముస్తాబు చేశారు. శనివారం సాయంత్రం ఆకాశంలో నెలవంక కనిపి ంచడంతో మసీదుల్లో సైరన్ మోగించి రంజాన్ మాసం ప్రారంభం సూచన చేశారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి నుంచి మసీదుల్లో ప్రత్యేక తారావి నమాజ్ ప్రార్థనలను ప్రారంభించారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి ముస్లింలు ఉపవాసదీక్షలు చేపట్టారు. నెలరోజులపాటు ముస్లింలు ఎంతో నిష్టతో ఉపవాసదీక్షల చేయటంతోపాటు పవిత్ర గ్రంథం ఖురాన్ పఠనం చేపడుతారు. అదే విధంగా మసీదుల్లో రాత్రిపూట తారావి నమాజు చేసి ప్రత్యేక ప్రార్థనలు చేపడతారు. రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

రుణమాఫీ కోసం..

ఈ ఫొటోలో కనిపిస్తున్న రైతు పేరు పి.రాములు. గ్రామం దొడగుంటపల్లి, పె ద్దమందడి మండలం. ఇతనికి పెద్దమం దడి కోఆపరేటివ్ బ్యాంకులో రూ.ల క్షా15వేల అప్పు ఉంది. 2019లో రూ.లక్షా 95 వేలు రుణం తీసుకుంటే, బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన మాఫీ పోనూ మిగిలిన బాకి రూ.లక్షా 15వే లుగా బ్యాంకువారు స్టేట్‌మెంట్ ఇచ్చా రు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల వరకు చేసిన రుణమాఫీలో రాములు పే రు రావాలి. కానీ, ఎవరు చేసిన తప్పిద మో.. రుణమాఫీ కాలేదు. దీనిపై 6 నె లల్లో ఐదు దఫాలు కలెక్టరేట్‌కు తిరు గుతూ వినితి పత్రాలు ఇస్తూనే ఉన్నాడు. చివరకు ప్రజావాణిలో దరఖాస్తు తీసు కొని రశీదు కూడా ఇవ్వలేదని చెబుతు న్నాడు. ఇటీవల వనపర్తికి డిప్యూటీ సీ ఎం మల్లు భట్టి విక్రమార్క వచ్చినప్పు డు ఎంపీ మల్లు రవి, డీసీసీబీ చైర్మన్ వి ష్ణువర్ధన్‌రెడ్డిలున్నప్పుడు ఎమ్మెల్యేకు వి నతిపత్రం ఇచ్చేందుకు వెళ్తే విష్ణువర్ధన్ రె డ్డి తీసుకుని నేను చూస్తాలే అని పంపిం చాడు. ఇక 24 ఫిబ్రవరి 2025న ప్రజా వాణిలో మళ్లీ దరఖాస్తు ఇవ్వగా.. రశీదు ఇచ్చి మూడురోజుల తర్వాత కలెక్టరేట్‌ లోని రూమ్ నెంబర్ 201లో వ్యవసా

ఫిర్యాదు రశీదుతో రైతు రాములు

య కార్యాలయం ఉంటుంది..అక్కడికెళ్లి ఈ రశీదు చూయించమని చెప్పి పం పారు. తీరా శనివారం జిల్లా వ్యవసాయ కార్యాలయానికి వెళ్లి రాములు రశీదు చూయించగా ఇది గవర్నమెంట్ చేతిలో ఉంది.. మీ ఇంటికి సమాచారం వస్తుం దని వ్యవసాయ అధికారులు చెప్పి పం పారు. ఇలా జిల్లాలో ఒక్క దొడగుంట పల్లి రాములు కాదు. వేలాది మంది రై తులు అర్హత ఉండి రుణమాఫీ అవ్వక నానా యాతన పడుతున్నారు. సీఎం రా క ద్వారానైనా ఇలాంటి అన్నదాతల క ష్టాలు గట్టెక్కుతే బాగుండని రైతులు భావిస్తున్నారు.



ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకుపోయిన టన్నెల్ బోర్ మిషన్

ఘనం సాగుతున్న అన్వేషణ

అడ్డంకిగా మారిన టీబీఎం

సొరంగంలో 13.5 కిలోమీటర్ల వద్ద టీబీఎం మిషన్ విరిగి అడ్డంగా పడింది. దీంతో దీనిని మూడు రోజులుగా కట్‌చేసి ముక్కలుముక్క లుగా చేస్తున్నారు. అయినా ఒక కొలిక్కి రావడం లేదు. ఒక బృందం మిషన్ కట్ చేస్తుంటే మరికొన్ని టీంలు పేరుకుపోయిన బురదను తొలగించే ప్రయ త్నం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన చోటికి వెళ్లేందుకు దారి ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు డీవాటర్ చేస్తున్న ని మిషానికి 6 వేల నుంచి 8 వేల లీటర్ల నీరు బయటకు వస్తుంది. ఇది కూడా సహాయక చర్యలకు పూర్తి అడ్డంకిగా మారిందని చెప్పొచ్చు.

- చివరి దశకు ఎస్ఎల్‌బీసీ ఆపరేషన్ రెస్క్యూ
- కొన్ని గంటల్లో ఉత్కంఠకు తెరపడే అవకాశం
- సవాళ్లను ఎదుర్కొని శ్రమిస్తున్న బృందాలు
- మృతదేహాల వెలికితీతకు ముమ్మర యత్నం
- జీరో పాయింట్ వద్ద ప్రతికూల పరిస్థితులు
- సహాయ చర్యలకు అడ్డంకిగా మారిన టన్నెల్ బోర్ మిషన్, పేరుకున్న బురద
- ఘటనా స్థలానికి చేరిన ఎనిమిది ప్రైవేట్ అంబులెన్స్‌లు

మహబూబ్‌నగర్, మార్చి 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): నాగర్‌కర్నూల్ జిల్లా దోమల పెంట ఘటనలో మృతదేహాల వెలికితీతకు అనేక అడ్డంకులు వస్తున్నాయి. శనివారం తెల్ల వారుజామునే అంతా అయిపోతుందని భావించిన అధికార యంత్రాంగానికి జీరో పాయింట్ వద్ద ప్రతికూల పరిస్థితులు వెంటాడుతున్నాయి. ఆక్సిజన్ లెవెల్స్ పడిపోవడం..ప్రమా దకర పరిస్థితుల్లో పనులు చేస్తున్నా అనేక సవాళ్లు ఎదురవు తున్నాయి. అడుగు ముందుకు వేయలేని పరిస్థితి ఏర్పడింది. పేరుకుపోయిన బురదను తొలగించేందుకు అడ్డంకులు ఎదు రవుతున్నాయి. 15ఫీట్ల మేరకు మేట వేసిన బురదను తొల గిస్తుంటే.. మళ్లీ బురద చేరుకుంటుంది. చేసిన కష్టమంతా వృథాగా మారుతుంది. ఇదిలా ఉండగా సొరంగంలో జీరో పాయింట్ వద్ద ఇక మిషనరీతో బురద బయటకు తీసి ఆప్ర దేశాన్ని జల్లెడ పట్టాలనే నిర్ణయానికి వచ్చారు. మృతదేహాలు అక్కడే ఉండడంతో ఆదివారం సాయంత్రానికి ఆపరేషన్ పూర్తవుతుందని ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

ఆలస్యమవుతున్న మృతదేహాల వెలికితీత

ఎస్ఎల్‌బీసీలో చిక్కుకుపోయిన 8 మందిని వెలికి తీసేం దుకు టన్నెల్‌లో ప్రతికూల వాతావరణం అడ్డంకిగా మారింది. 12వ కిలోమీటర్ల వద్ద టీబీఎంపై భాగంలో నలు గురు, కింది భాగంలో మరో నలుగురు చిక్కుకొని మృతి చెంది ఉంటారని భావిస్తున్నారు. ఇక్కడ చిక్కుకున్న ప్రదే శం వద్ద సుమారు 15 అడుగుల మేర బురద నిండుకుపో యింది. అయితే బురదలో 3 నుంచి 4 మీటర్ల కింద, మిష న్ కింది భాగంలో మిగతా మృతదేహాలు ఉంటాయని అంచ నాకు అధికారులు వచ్చారు. శనివారం అర్ధరాత్రి ఈ ప్రాంతా నికి రెస్క్యూ బృందం చేరుకొని సహాయక చర్యలు చేప ట్టింది. డెడ్‌బాడీలు దొరికే అవకాశం ఉండడంతో అంబులె న్స్‌లను అర్ధరాత్రి సిద్ధం చేసి ఉంచారు. నాగర్‌కర్నూల్ ప్రభుత్వ దవాఖానలో పోస్టుమార్టం కోసం రాత్రికి రాత్రే వైద్యులను రప్పించారు. అయితే ఇక్కడ ప్రతికూల పరిస్థితులు వెంటాడాయి. పై భాగంలో తవ్వుతున్న కొద్దీ కింది భాగం నుంచి ఊట వస్తోంది. అక్కడ తీసిన బురదను పక్కకు వేస్తున్నా మళ్లీ చేరుతున్న నీరు, బురదతో రెస్క్యూ బృందాలు వెనక్కిమళ్లాయి.

సవాల్‌గా పరిస్థితులు

ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో 12వ కిలోమీటర్ వద్ద పేరు కుపోయిన బురదను తొలగించడం రెస్క్యూ బృందాలకు సవాల్‌గా మారింది. ప్రాణాలకు తెగించి.. ఆక్సిజన్ లెవల్ తక్కువగా ఉన్నా అక్కడ చిక్కిన మృతదేహాలను వెలికి తీసేం దుకు తీవ్రంగా శ్రమించారు. అయినా అక్కడ బురదను తొల గించడం కష్టంగా మారింది. తెల్లవారు జామునుంచి లోప లికి వెళ్లిన వారికి ఫలితం కనిపించలేదు. దీంతో మిషనరీ ద్వారా బయటికి తీయాలని ఉన్నతాధికారులు నిర్ణయిం చారు. దీనికోసం భారీ హిటాచీని తీసుకొచ్చారు. బురద తీయడానికి వెళ్లిన రెస్క్యూ బృందానికి అనేక సవాళ్లు ఎదు రవుతున్నాయి. ఆక్సిజన్ లేకుండా ప్రాణాలకు తెగించి పైకి వెళ్లి బురదను తొలగిస్తుంటే మళ్లీ బురద పేరుకుపోతుంది. దీంతో అక్కడ మనుషులు పనులు చేయడం ప్రమాదకర మని గుర్తించారు.

సైలెంట్‌గా అధికారులు

ఎన్‌జీఆర్ఐ ఇచ్చిన నివేదికతో ఇక టన్నెల్‌లో చిక్కుకున్న మృతదేహాలను బయటకు తీస్తామని చెప్పి హంగామా చేసిన అధికారులు శనివారం సైలెంట్ అయిపోయారు. పరిస్థితి అంచనా వేయడంలో విఫలం కావడంతో మృతదేహాల అన్వే షణ ముందుకుసాగుతోంది.. ఈరోజు ఎలాగైనా ముగింపు పలకాలని అధికారులు రెస్క్యూ టీంలు భావిస్తున్నాయి. మొత్తంపైన మృతదేహాల అన్వేషణ సవాల్‌గా మారింది.

బీజేపీకి రెడ్ కార్పెట్

బీజేపీ లెజిస్లేటర్ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో 8 మంది ప్రతినిధి బృందం ఎస్ఎల్‌బీసీని పరిశీలించింది. వీరిని ప్రభుత్వం రాచమర్యాదలతో లోపలికి పంపించారు. మూడ్రోజుల కిందట వచ్చిన బీఆర్ఎస్ నేతలను ఆంక్షలు విధించగా.. కమలం పార్టీ నేతలకు మాత్రం రెడ్ కార్పెట్ వేసింది.

టన్నెల్‌లోకి వెళ్తున్న రెస్క్యూ టీంలు

ఎస్ఎల్‌బీసీ వద్ద సహాయ చర్యలు పర్యవేక్షిస్తున్న కలెక్టర్, అధికారులు

టన్నెల్‌లో ఊబికి వస్తున్న నీరు

కొత్త సీసాలో పాత సరుకు

- గత పనులకు శంకుస్థాపనలా?
- నేడు వనపర్తిలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

వనపర్తి, మార్చి 1(నమస్తే తెలం గాణ): బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూ రైన పనులు, మరికొన్ని కొత్త పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేసేందు కు ఆదివారం వనపర్తికి రానున్నారు. రెండు, మూడు నెలల నుంచి ఇప్పుడూ అప్పుడంటూ సీఎం ప్రోగ్రాంను చర్చిస్తు న్నా.. వాయిదాలు పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రేవంత్‌రెడ్డి పర్యటనకు ము హూర్తం ఫిక్స్ చేయడంతో అధికార యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది. ఈ మేరకు ప్రచారంలో రూ.వెయ్యి కోట్ల అభివృద్ధి పనులను ఒకసారి, రూ.700 కోట్ల పనులంటూ మరోసారి ప్రచారా లు జరుగుతూ ఉన్నాయి. చివరకు అభి వృద్ధి పనుల జాబితాను నిశితంగా పరి శీలిస్తే.. అందులో గతంలో ఉన్నవి కూ డా సీఎం ద్వారా శంకుస్థాపన చేయిం చేందుకు పురమాయించారన్న విమర్శ లు వెలువడుతున్నాయి. ఇందులో ప్ర ధానంగా జీజీహెచ్(గవర్నమెంట్ జనర ల్ ఆసుపత్రి)కి కోసం గత ప్రభుత్వంలో నే జీవో 92 ద్వారా మెడికల్ కళాశాల, హాస్టల్స్ భవనాలు, 500 పడకల దవా ఖాన నిర్మాణానికి రూ.510 కోట్లు మం జూరై టెండర్లు కూడా జరిగిన సంగతి వి దితమే. వీటిలో మెడికల్ కళాశాల, హా స్టళ్ల భవనాల నిర్మాణాలు కూడా కొలిక్కి వచ్చాయి. ఇక మిగిలింది దవాఖాన ని ర్మాణమే. ఆ పనులకు ఇప్పుడు మళ్లీ సీ ఎం ద్వారా శంకుస్థాపన చేయించడంపై వివిధ రాజకీయ పార్టీల నాయకులు వి మర్శిస్తున్నారు. అలాగే ఐటీ టవర్ ఏ ర్పాటుకు అప్పట్లో ఐటీ మంత్రిగా కేటీఆ ర్ శంకుస్థాపన చేశారు. ఐటీ భవన నిర్మా ణానికి సైతం సీఎం ద్వారా మళ్లీ చేయిం చడంపై చర్చనీయాంశమవుతున్నది. సీ ఎం స్థాయి వ్యక్తితో ఇలా గతంలో ఉన్న పనులకే మళ్లీ శిలాఫలకాలు వేయించ డం సముచితం కాదన్న వాదనలు విని పిస్తున్నాయి. వనపర్తికి ఇంకా కావాల్సిన అనేక అభివృద్ధి పనులున్నాయి. వా టిపై దృష్టి సారించి కొత్త పనులకు శంకుస్థాప నలు చేయిస్తే ప్రజల విశ్వాసాన్ని పొందే అవకాశం ఉంటుంద న్న అభిప్రాయం కూడా వెల్లడవుతుంది. బీఆర్ఎస్ ప్రభు త్వంలో రూ.వందల కోట్ల పనులు మంజూరై ఉండగా, వాటిని అధికశాతం రద్దు చేయించారు. వేరుశనగ, గొర్రెల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా నాడు మంత్రి హోదాలో సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు వాటి ఊసే లేదు. సీఎం స్థాయి వ్యక్తి.. అందులో వనపర్తి కేంద్రంతో ప్రత్యేక బంధమున్న రేవంత్‌రెడ్డి ద్వారా కొత్త అభివృద్ధి పనులను చేపట్టి బాటలు వేయాలని ఇక్కడి వేదావులు, విద్యావే త్తలు, ఉద్యోగులు, రైతులు ఆశిస్తున్నా రు. ఇలా పాత పనులకే శంకుస్థాపనలు పెట్టి ఏదో మొక్కుబడిగా కొన్ని పనులను కొత్త వాటిని చేర్చి ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సీ ఎం వనపర్తి పర్యటనను ఖరారు చేసి గొ ప్పగా సాధించింది ఏమీ లేదన్న భావన లు వినిపిస్తున్నాయి. ఇప్పటికే చాలా మంది రైతులు రుణమాఫీ సక్రమంగా అమలులేక అవస్థలు పడుతున్నారు. ఇక రైతుబంధు ఒకటి, రెండు, మూడెకరా లంటూ చెబుతున్నా.. బ్యాంకులకు వెళ్తే పడలేదన్న సమాధానాలతో సతమతమ వుతున్నారు. ఇంకా బోనస్ డబ్బులు ప డక మరికొంత మంది రైతులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. కనీసం సీఎం సొం త గడ్డకు వస్తున్న సందర్భంలోనైనా ఈ ఒక్క జిల్లాలోని అన్నదాతలకైనా తీపిక బురు అందించి ఉంటే బాగుండేదన్న అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి.

సీఎం పర్యటన ఇలా..

ఆదివారం ఉదయం 11:30 గంటల కు హెలీక్యాప్టర్ ద్వారా పాలిటెక్నిక్ వెను క భాగంలో సీఎం రేవంత్‌రెడ్డి ల్యాండ్ అవుతారు. అక్కడి నుంచి నేరుగా వేంక టేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూ జలు చేస్తారు. అక్కడి నుంచి రేవంత్ కు టుంబం వనపర్తిలో నివాసం ఉన్నప్పటి ఇంటికెళ్లి కలుసుకుంటారు. అటునుంచి జెడ్పీ బాలుర పాఠశాల, ప్రభుత్వ జూని యర్ కళాశాల మైదానంలో పలు అభి వృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో రేవంత్‌రెడ్డి క్లాస్‌మెంట్స్, ఆత్మీ యులతో సమావేశమై భోజనం చేస్తారు. అనంతరం పాలిటెక్నిక్ మైదానంలో ఏ ర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొ నేలా ఏర్పాట్లు చేశారు.

ఆర్టీసీకి 'మహా' బొనాంజా

- 4రోజుల్లో రూ.88లక్షల రాబడి

మహబూబ్‌నగర్ అర్బన్, మా ర్చి 1: ఆర్టీసీకి మహాశివరాత్రి సం దర్భంగా ఆశించిన స్థాయిలో అద నపు ఆదాయం వచ్చినట్లు ఆర్టీసీ ఆర్ఎం సంతోష్‌కుమార్ శనివా రం ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవ రి 24 నుంచి 27 వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 271 బస్సులను శ్రీశైలం రూట్లో నడిపి 54వేల మంది ప్రయాణికులను గమ్యస్థా నాలకు చేర్చడంతో ఆర్టీసీ సంస్థకు రూ.88.98 లక్షల అదనపు ఆ దాయం వచ్చిందని ఆర్ఎం తెలి పారు. అచ్చంపేట నుంచి రూ.9. 097 లక్షలు, గద్వాల రూ.7.62, కల్వకుర్తి రూ.6.91, కొల్లాపూర్ రూ.7.47, మహబూబ్‌నగర్ రూ. 24.51, నాగర్‌కర్నూల్ రూ.8. 97, నారాయణపేట రూ.9.53, షాద్‌నగర్ రూ.4.48, వనపర్తి రూ.10.37 లక్షల రాబడి వచ్చిన ట్లు వెల్లడించారు.

కాంగ్రెస్ గూండాగిరి

- కొల్లాపూర్‌లో ఫ్యాక్షన్ రాజకీయాలు
- బీఆర్ఎస్ నేతలపై మారణాయుధాలతో దాడి
- జూపల్లి అండ చూసుకొనే హస్తం నాయకుల ఆగడాలు
- మేం రసగుల్లలతో దాడి చేస్తామని అనుకోవద్దు: మాజీ ఎమ్మెల్యే బీరం

కాంగ్రెస్ గూండాల దాడిలో ధ్వంసమైన కారును పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్/కోడేరు, మార్చి 1: నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో ఫ్యాక్షన్ నీడలు అలముకున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వరుసగా ప్రతిపక్షాలపై దాడుల ప రంపర కొనసాగుతున్నది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల మీటింగ్‌కు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నాడని.. ప్రభుత్వ పథకాలపై ప్రశ్నిస్తున్నాడని పెద్దకొ త్తపల్లి మండలం సాతాపూర్‌లో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గు జ్జుల పరమేశ్‌పై గురువారం రాత్రి జరిగిన దాడి మరువక ముందే ఎ మ్మెల్సీ మీటింగ్‌కు హాజరైన కోడేరు మండలానికి చెందిన ఓ కుటుం బంపై కాంగ్రెస్ గూండాలు విచక్షణరహితంగా దాడులు చేశారు. అం తటితో ఆగకుండా పట్టపగలు కొల్లాపూర్ పట్టణ నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ దవాఖానకు చికిత్స నిమిత్తం వచ్చిన వారిని కాపుగాసి కా ర్లను అడ్డంపెట్టి సినీఫక్కీలో కత్తులు, గొడ్డలి, ఇనుప రాడ్లతో తెగబ డిన ఘటన పట్టణవాసులు, దవాఖాన సిబ్బంది, రోగులను భయా భ్రాంతులకు గురిచేసింది.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రోజు నుంచి..

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గ్రామంలో తమ కుటుం బంపై పార్టీ నాయకుడు పాండునాయక్ అతని అనుచరులు దాడుల కు తెగబడినట్లు బాధితులు తెలిపారు. డిసెంబర్ 30వ తేదీ మా కు టుంబ సభ్యురాలిపై దాడి చేసి పుస్తెలతాడు లాక్కొని వెళ్లారని.. ఇదే విషయంపై కోడేరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్తే ఎస్సై బూతులు మాట్లాడి గెంటేశారని.. కనీసం పుస్తెలతాడు కూడా ఇప్పిం చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డాబా పెట్టుకొని బతుకుతున్న తమ జీవనోపాధిని దెబ్బతీసి రూ. 10లక్షలు నష్టం చేకూర్చారని వాపో యారు. ప్రభుత్వం మారింది మాపైన ఉల్టా కేసులు అవుతాయని భ యంతో బతుకుతున్న తమపై రాజకీయంగా ఎదురు లేకుండా ఉం డాలని కాంగ్రెస్ నాయకులు వరుసదాడులు చేస్తున్నారని ఆరోపిం చారు. శుక్రవారం మా అన్న రాజునాయక్ ఎమ్మెల్సీ కవిత మీటింగ్ వెళ్లి వచ్చాడని.. పగ పెంచుకొని అర్ధరాత్రి కరెంట్ తీసి ఇంటిపై దాడికి వచ్చారన్నారు. ప్రాణ భయంతో 100కి ఫోన్ చేయడంతోపాటు కోడేరు ఎస్సైకి ఫోన్ చేస్తే నీకు సినిమా చూపిస్తామని బెదరించాడని.. రాత్రంతా ఇంటినుంచి బయటకు రాకుండా బిక్కుబిక్కుమంటూ గడిపినట్లు బాధితుడు రవినాయక్ వాపోయారు. శనివార ఉదయం ఇంట్లో టిఫిన్ చేస్తుంటే అకస్మాత్తుగా కాంగ్రెస్ నాయకుడు పాండు నాయక్ తన అనుచరులతో వచ్చి దాడి చేశారన్నారు. దాడిపై ఫిర్యా దు చేయడానికి వెళ్తే కోడేరు పోలీసులు పట్టించుకోలేదని కొ ల్లాపూర్ పోలీస్‌స్టేషన్ వస్తే లోపలికి రాకుండా గేట్లు వేశారని పేర్కొన్నాడు. దీంతో కొల్లాపూర్ దవాఖానకు చికిత్సకు వెళ్తే దాడి చేశారన్నారు. గ్రామంలో మా స్థలాన్ని ఆక్రమించుకొని మాపై దాడులకు పాల్పడుతున్నారని.. తమ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల నుంచి ప్రాణహాని ఉందని ఆరోపిం చారు. ప్రభుత్వ దవాఖానలో దాడి అనంతరం కూడా మార ణాయుధాలను యథేచ్ఛగా అక్కడే పెట్టుకొని ఉన్నట్లు బాధి తులు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుడికి తీవ్ర గాయాలు

కాంగ్రెస్ పార్టీ నాయకులు జరిపిన దాడిలో బీఆర్ఎస్ నాయ కుడు రాజు నాయక్, అతని కుటుంబ సభ్యులకు తీవ్ర గాయా లయ్యాయి. రాజు నాయక్ తలపై 18కుట్లు, రవినాయక్‌కు 4కుట్లు పడ్డాయి. శ్రీవిద్య చెయ్యి విరిగిపోయింది. బాలునా యక్ నడుంపై తీవ్ర గాయాలయ్యాయి. అలాగే లాలమ్మ, చిట్టెమ్మ, ఠాకూర్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. కొల్లాపూర్ ప్రభుత్వ దవా ఖానలో చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా దవాఖా న లేదా హైదరాబాద్‌కు రెఫర్ చేస్తామని డాక్టర్ తెలిపారు.

మంత్రి అండతోనే దాడి

నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం నార్యానాయక్ తండాలో కాంగ్రెస్ గూండాల చేతిలో హత్యాయత్నానికి గురై కొల్లాపూర్ దవా ఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకుడు రాజునాయక్‌ను వారి కుటుంబ సభ్యులను శనివారం కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. దాడికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లతో వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. బీఆర్ఎస్ నాయకుడు, కుటుంబ సభ్యులపై అత్యంత దారుణంగా విచక్షణారహితంగా దాడులు చేయడంతో తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులకు భయపడొద్దని ధైర్యంగా ఉండా లని పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని మనోధైర్యం చెప్పా రు. కాంగ్రెస్ గూండాల చేతిలో ధ్వంసమైన కారును పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ నాయకులు, కుటుంబ సభ్యులైన మహిళలపై అర్ధరాత్రి దాడి చేయడం పిరికిపంద చర్య అన్నారు.

గాయపడిన వారు చికిత్స నిమిత్తం కొల్లాపూర్‌కు వస్తే పట్టణ నడ్డి బొడ్డులో అంబేద్కర్ విగ్రహం సాక్షిగా కత్తులు, గొడ్డలి, ఇనుప రాడ్ల తో అత్యంత పాశవికంగా దాడిచేసి చంపేందుకు యత్నించారని.. దా డి వెనుక ఎవరు ఉన్నారో అందరికీ తెలుసన్నారు. మీరు మా కార్య కర్తలపై రాళ్లతో దాడులు చేస్తుంటే.. మేము రసగుల్లాలతో దాడి చేస్తా మనుకోవద్దన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటివాటికి తావులేదని.. సైలెంట్‌గా ఉన్నట్లు పేర్కొన్నారు. గొడవకు సంబంధించిన సీసీ ఫుటే జీలను ట్యాంపరింగ్ చేయకుండా బయటపెట్టాలని డిమాండ్ చేశా రు. శుక్రవారం అర్ధరాత్రి దాడి జరిగిన వెంటనే కోడేరు పోలీస్‌స్టేష న్‌లో ఫిర్యాదు చేస్తే పట్టించుకోకుండా అధికార పార్టీకి కొమ్ముకాస్తు న్నారని విమర్శించారు. ఎన్నికల తర్వాత రాజు కుటుంబానికి ఆర్థి కంగా నష్టం చేయడంతోపాటు మూడోసారి కాంగ్రెస్ నాయకులు దా డి చేశారన్నారు. మంత్రి జూపల్లి అండతోనే కొల్లాపూర్‌లో దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. కొల్లాపూర్‌లో అధికార పార్టీ అం డతో క్లైం రేట్ పెరిగిందన్నారు. హోంశాఖను చూసే సీఎం కొల్లాపూ ర్‌లో జరిగే ఆరాచకలపై క్లైంపై రివ్యూ చేయాలని డిమాండ్ చేశారు. 70ఏండ్ల మహిళలపై కూడా దాడులు చేయడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. కాంగ్రెస్ నాయకులు చేసే తప్పుడు పనుల నుంచి కాపాడుకునేందుకు ప్రతిపక్ష పార్టీల నాయకులను లేకుండా చేసేం దుకు చూస్తున్నారని విమర్శించారు. కోడేరు పోలీస్‌స్టేషన్‌లో పట్టిం చుకోకుంటే కొల్లాపూర్ సీఐ కార్యాలయం వచ్చిన బాధితులను స్టేష న్‌లోకి రాకుండా గేట్లు వేసిన చరిత్ర కొల్లాపూర్‌లో మాత్రమే చూస్తు న్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులపై దాడికి పాల్పడిన వారిని వెం టనే అరెస్టు చేయాలని లేకపోతే పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తామ ని హెచ్చరించారు. అంతకుముందు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూ రెడ్డి రఘువవర్ధన్‌రెడ్డి దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకుడు రాజునాయక్, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకుడు, కుటుంబ సభ్యులు

దిద్దుబాటు చర్యలు

బీఆర్ఎస్ నాయకుడు రాజునాయక్, అతని కుటుంబ సభ్యులపై జరి గిన దాడి ఘటనలో కాంగ్రెస్ పార్టీ దిద్దుబాటు చర్యలకు దిగింది. శని వారం ఆ పార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. దవాఖానలో దాడి చేయడం సరైనది కాదని.. దాడి చేసిన పాండునాయక్ పోలీస్ అదుపులో ఉన్నాడని ఈ విషయంపై రాజకీయం చేయొద్దని సూచిం చారు. అయితే కొల్లాపూర్ పట్టణంలో వందలాదిగా మంత్రి ఫొటో తోపాటు దాడికి పాల్పడిన పాండునాయక్ ఫొటో ఉన్న ఫ్లెక్సీలను హుటాహుటిన తొలగించడం ప్రజలను విస్మయానికి గురి చేసింది.

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

బీఆర్ఎస్ నాయకులపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కిషన్‌నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు రవినాయక్ బాధితు లతో కలసి వెళ్లి కొల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు ఉదయం ఫిర్యాదు చేసేందుకు వస్తే స్టేషన్ లోకి రాక